తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
07 నవంబర్ 2025
పేజీలు : 8
Follow :

## గ్రూప్-2 అధికారి బోగ సతీష్‌కు వీడ్కోలు సన్మానం



**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 06 (జనంసాక్షి) :** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలో 331వ ర్యాంక్‌తో అర్హత సాధించి హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ డిపార్ట్మెంట్ కరీంనగర్ కార్యాలయంలో అసిస్టెంట్ డెవలప్మెంట్ అధికారిగా నియమింపబడి తాను పనిచేస్తున్న సింగరేణి సంస్థ ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి రాజీనామా చేసి వెళు తున్న బోగ సతీష్‌ను తోటి ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు, అధికారులు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో గజమాల, శాలువాలు, బహుమతులు, జ్ఞాపికగా అందజేస్తూ ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎంటెక్ చదివి సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్‌గా 2016లో ఆర్జీ-2 ఏరియా వర్క్‌షాప్‌లో నియమింపబడి సంవత్సరంన్నర క్రితం ఓసీపీ-1 కు బదిలీపై వచ్చి తోటి ఉద్యోగులతో కలిసిమెలిసి, అందరి మన్ననలను పొంది, సింగరేణి దగ్గర ప్రాంతంలోనే పోస్టింగ్ ఇవ్వడం సంతోష కరమని, వారి సేవలను కొనియాడుతూ, గతంలో వారు సిండికేట్ బ్యాంకు పిఓగా, కేడీసీసీ బ్యాంకు క్లర్కుగా, రైల్వే అసిస్టెంట్ లోకో పైలెట్‌గా...పలు ఉద్యోగాలకు అర్హత సాధించారని తెలిపారు. అయినప్పటికి గ్రూప్-2లో అధికారి ఉద్యోగం పొందారని, అలాగే గ్రూప్-1 పరీక్ష ఫలితాల అర్హతకు దగ్గరగా వచ్చిన తన కోరిక త్వరలో నెరవేరాలని, తాను పద్మశాలిగా, వారి కులానికి సంబంధించిన విభాగంలోని అధికారిగా నియమింపబడిన సందర్భంగా సంతోషంగా పని చేస్తూ, మరింత పేరు తెచ్చుకుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్, ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు, గని మేనేజర్ రావుల పాపయ్య, రక్షణ అధికారి అజయ్ కుమార్, అదనపు మేనేజర్ ఎల్. వినాయక్, ఏఐటీయూసి పిట్ కార్యదర్శి డి. తిరుపతి రావు, టీబీజీకేఎస్ నాయకులు అల్లం తిరుపతి, నాయకులు రమేష్ రావు, కొండాల్ రెడ్డి, రామచంద్ర రావు, రఘునాథ్, రత్నం, వెంకటరమణ, భోగ రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

### పదిర బ్రిడ్జి ప్రధాన రహదారిపై ప్రమాదకరమైన గుంత

## ఆదమరిసై అంతే..



**ఎల్లారెడ్డిపేట, నవంబర్ 06, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామంలోని సిరిసిల్ల - కామారెడ్డి ప్రధాన రహదారి బ్రిడ్జి పై ఏర్పడ్డదంతో ప్రయాణికులు భయందోళనకు గురి అవుతున్నారు. కామారెడ్డి, సిరిసిల్ల హైవే కావడంతో వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. బ్రిడ్జికి సొరంగంలాగా గుంత ఏర్పడడంతో వాహన రాకపోకలకు ఇబ్బంది జరగడమే కాకుండా బ్రిడ్జి కూడ కూలుతుందో ఏమోనని పదిర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థులు ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని గ్రామస్థులు అధికారులను, ప్రజా ప్రతినిధులను ప్రశ్నిస్తున్నారు. ఇదే కాకుండా మరో నాలుగైదు చోట్ల గుంతలు ఏర్పడ్డాయన్నారు. అదేవిధంగా బ్రిడ్జి పై నుండి వెహికల్స్ వెళ్తుంటే కొద్దిపాటిగా ఊగుతుందని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి పరిశీలించి ప్రమాద గుంతను పూడ్చివేయాలని బ్రిడ్జికి మరమ్మత్తులు చేయించాలని కోరుతున్నారు.

## గొర్ల కాపరికి ఆర్థిక సహాయ చెక్కు అందజేత



కోనరావుపేట(జనంసాక్షి): కొనరావుపేట మండలంలోని బావుసాయిపేట గ్రామానికి చెందిన తిక్కల జగన్‌కు చెందిన గొర్రె గతంలో విద్యుత్ షాక్‌తో మరణించగా బుధవారం సెస్ వైస్‌చైర్మన్ దేవరకొండ తిరుపతి నష్టపరిహారంగా రూ. 7వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో చెప్పాల శంకర్ , నోముల లింగారెడ్డి, సెస్ ఏఈ దివ్య అనీల్ పాల్గొన్నారు.



### 15 రోజులలో మానసిక దివ్యాంగుల

## పాఠశాల ప్రారంభించాలి

○ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

○ సుల్తానాబాద్ లో పర్యటించిన జిల్లా కలెక్టర్

**సుల్తానాబాద్,నవంబర్ 06(జనంసాక్షి) :** 15 రోజులలో మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ పట్టణ ప్రాంతంలో విస్తృతంగా పర్యటించి నిర్మాణంలో ఉన్న మానసిక దివ్యాంగుల పాఠశాల, వృద్ధాశ్రమం పనులను, కేంద్రీయ డ్రగ్ స్టోర్ (కేంద్రీయ మందుల గిడ్డంగి కేంద్రం) లను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సుల్తానాబాద్ లో నిర్మాణమవుతున్న మానసిక దివ్యాంగుల పాఠశాల పెండింగ్ పనులు వేగవంతంగా మిగతా 7లో

## నేడు గవర్నర్ పర్యటన కోసం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

### కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం



**కరీంనగర్ (జనంసాక్షి):** గవర్నర్ పర్యటన కార్యక్రమం సందర్భంగా కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను పూర్తి చేసినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. ఈ సందర్భంగా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం స్వయంగా కార్యక్రమం జరిగే ప్రాంతాన్ని భద్రతా చర్యలను పర్యవేక్షించారు. గవర్నర్ పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడిందని ఆయన పేర్కొన్నారు. గవర్నర్ కాన్వాయి సురక్షితంగా, సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ మళ్లింపు బందోబస్తును సమర్థవంతంగా ఏర్పాటు చేశామన్నారు. యాంటీ సాబొటేజ్ తనిఖీలు కార్యక్రమ ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి యాంటీ సాబొటేజ్ చెకింగ్స్ పకడ్బందీగా నిర్వహిస్తున్నామన్నారు. కీలక ప్రాంతాలలో శాశ్వత భద్రతా సిబ్బందిని మోహరించ నున్నామని తెలిపారు. భద్రతా వలయాన్ని పర్యవేక్షించేందుకు సమన్వయం చేసేందుకు ప్రత్యేకంగా రోప్ పార్టీలను ఏర్పాటు చేశారు. కార్యక్రమం జరిగే యూనివర్సిటీ కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రత్యేకించి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని సీపీ తెలిపారు. భద్రత ఏర్పాట్ల పర్యవేక్షణ అనంతరం, క్షేత్ర స్థాయిలో ఉన్న పోలీసు అధికారులకు, సిబ్బందికి సీపీ తగిన సూచనలు, మార్గదర్శకాలను జారీ చేశారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, విధిని సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. గవర్నర్ పర్యటన ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు పూర్తిగా సన్నద్ధంగా ఉన్నట్లు పోలీసు కమిషనర్ గౌస్ ఆలం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీం రావు, కమీషనరేట్ లోని పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆబ్సెంటిజం సర్క్యులర్ పై ఆందోళనలో కార్మిక వర్గం

## సర్క్యులర్ వెంటనే వెనక్కి తీసుకోవాలి

## టీబీజీకేస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి




**గోదావరిఖని, జనంసాక్షి :**అక్టోబర్ 23న విడుదల చేసిన సర్క్యులర్ కార్మికులను ఆందోళన గురి చేస్తుందనీ.. అలాగే భయాందోళనలకు గురి చేస్తుందని టీబీజీకే అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జనవరి 15న వార్నింగ్ లెటర్ , సస్పెన్షన్ నుంచి ఇంక్రిమెంట్లు కోత, డిస్మిస్ వరకు రెండున్నర నెలలోనే ప్రక్రియ పూర్తి చేయాలనే సర్క్యులర్ కార్మికులనుభ యాందోళనకు గురిచేస్తుందన్నారు.ఏడు నెలల నుంచి మెడికల్ బోర్డు పెట్టట్లేదనీ .. అడుగుతే దానికి దానికి షెడ్యూల్ లేదని,15,16 నెలల సర్వీస్ మిగిలిపోయినదనీ , ఏడు నెలల నుంచి మెడికల్ బోర్డు పెట్టట్లేదు అని అడుగుతే దానికి షెడ్యూల్లేదనీ, సంవత్సరమైన కాలమైన తర్వాత కూడా అన్ని రకాల ఇంటర్వ్యూలు మెడికల్ పూర్తయి ఉద్యోగాల కోసం వేచి చూస్తున్నా రన్నారు. కార్మికుల సంఖ్య తగ్గించాలనే కారణాలతోటే మెడికల్ బోర్డు నిర్వహించట్లేదనీ రాజు రెడ్డి పేర్కొన్నారు.అలాగే కంపెనీలో విఆర్ఏస్ కాదు సిఆర్ఎస్ అనేది కంపల్సరీ రిటైర్మెంట్స్ స్కీం ని కూడా అమలు చేసి కార్మికులను బలవంతంగా వెళ్లగొట్టే కుట్ర చేస్తున్నారని పేర్కొన్నారు.గతంలో 100 మస్టర్లు మూడు సంవత్సరాల లేకుంటే డిస్మిస్ చేసే ప్రక్రియ ఉండేదనీ, ప్రస్తుతం 150 మస్టర్లకు తక్కువ ఉన్నవార్నింగ్ చార్జీటు్ల ఇంక్రిమెంట్లకు వంటి సర్క్యులర్లను తీసుకువచ్చారన్నారు.19 మస్టర్స్ ఒక నెలలో చేసినటువంటికార్మికుని పేరు నిన్న నోటీసు బోర్డులో వేశారుసంవత్సర కాలమంతా పనిచేసే కేవలం ఒక్క నెలలో సర్ఫేస్ అయితే 20 అండర్ గ్రౌండ్ అయితే 16కు తక్కువగా ఉన్న వారిని కూడా పిలమాడము ఏదైతే ఉందో వారిని ఆత్మ అభిమానం దెబ్బ తినే విధంగా మనకే మానసిక ధైర్యం కోల్పోయే విధంగా కంపెనీ వ్యవహరిస్తున్నది ఉదాహరణకు %ఖుఖ% 8 ఇంక్లైన్లో 1200 మంది పని చేస్తే వారిలో 278 మందికి 19 లేదా 16 తక్కువ ఉన్నటువంటి మందికి నిన్న వారందరి కుటుంబాలతో కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈరోజు 25 26 రోజులున్నటువంటి నెలలో మరియు ప్లేడేలు పిహెచ్డీలు పోగా ఐదు ఆరు మాస్టర్లు తక్కువ చేస్తే కూడా ఈరోజు ఫ్యామిలీతో కౌన్సిలింగ్ కు రమ్మని నోటీసు బోర్డులలో వేయడం అది కార్మికుని మోటివేట్ చేసేవిధంగాఉ ండకపోగా ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఉందిఉత్తమ కార్మికున్ని కూడా ఇందులోకి నిన్న జరిగినటువంటి కౌన్సిలింగ్ పిలవ బడ్డాడుకటింగ్ కి 18 లైన్ లో 270 గత సంవత్సరం గత రెండు సంవత్సరాల కాలంలో 270. .280 మాస్టారులున్న ఉద్యోగిని కూడా గత నెలలో 19 మాస్టర్లు ఉన్నాయని కౌన్సెలింగ్ పిలవడం దారుణం.ఒక సింగరేణి ఉద్యోగికి గత 6 నెలల్లో ఒక ఆబ్సెంట్ లేదు. లీవ్ కానీ పెట్టలేదు.. కానీ అక్టోబర్ నెలలో ఆయన వ్యక్తిగత అవసరం కోసం వారం రోజుల లీవు ఒక్క నెలలోనే పెట్టుకున్నాడు.. తనని ఫ్యామిలీతో కౌన్సిలింగ్ కి రమ్మని పిలిచారు .అతనికి ఇంకా 2 నెలలు ఉంది లీవులు వాడుకోడానికి..అదేవిధంగా సంవత్సరానికి 300 మాస్టర్లు చేసే ఉద్యోగి తన కూతురి లేదా కొడుకు పెళ్లి ఉందని ఒక నెలలో 15 రోజులు డ్యూటీకి వెళ్లలేదు.ఒక ఉద్యోగి జ్వరంతో నో తన కుటుంబంలో అనారోగ్య పరిస్థితుల వాళ్లనో ఎక్కడికైనా టూర్ వెళితేనో మాస్టర్లు పూర్తి చేయలేరు . అంటే అతను ఎక్కడికి వెళ్లకూడదు అనారోగ్య పాలైన రెస్ట్ తీసుకోకూడదు సిక్కులు సీఎల్ వాడుకోకూడదుయాజమాన్యం కార్మికులను ఇబ్బంది పెట్టే పనులు మానుకోవాలని కార్మికులలో ఉద్యోగులలో తిరుగుబాటు తప్ప దు గుర్తింపు సంఘం ఎన్నికల్లో 47 హామీలు ఇచ్చిన ఏఐటీయూసీ నాయకులు వాటిని మరచిపోయి వీటికి సహకరిస్తున్నారన్నారు ఈ నూతన అటెండెన్స్ విధానాన్ని స్వాగతిస్తున్నామని స్వయంగా గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రకటించడం కార్మికులంతా గమనిస్తున్నారుఅదేవిధంగా ప్రభుత్వంలో ఉన్న అని చెప్పుకునే ప్రాతినిధ్య సంఘ నాయకులు అన్నీ సమస్యలు వాగ్దానాలు మా ఎమ్మెల్యేలు మంత్రి ముఖ్యమంత్రి చేసి పెడతారని చెప్పుతూ కాలం వెల్లదీస్తున్నారుఈ రెండు సంఘాల నాయకులు ఎవరేం చేస్తున్నారు అనేది కార్మికులందరూ గమనిస్తున్నారు గతంలో లాగా చదువురాని కార్మికులు లేరు డిగ్రీలు పీజీలు చదివిన యువ ఉద్యోగులు సదరునాయకులు చేస్తున్నా పనులను గమనిస్తున్నారువీరందరికీ కర్రు కాల్చి వాత పెట్టే రోజు దగ్గర్లోనే ఉందన్నారు.అటెండెన్స్ సర్క్యులర్ వెనక్కి తీసుకుని, మెడికల్ బోర్డు నిర్వహణ త్వరలో జరగకుంటే కార్మిక లోకమంతా కలిసొచ్చే కార్మిక సంఘాలతో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ముందుండి పోరాడుతుందన్నారు. త్వరలోనే కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. విలేకరుల సమావేశంలో టీబీజీకేస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి, కోశాధికారి చెల్పూరి సతీష్,జాయింట్ సెక్రెటరీ పానుగంటి సత్తయ్య, కేంద్ర నాయకులు పొగాకు రమేష్, అన్వేష్ రెడ్డి, వాసర్ల జోసెఫ్, రొడ్డ సంపత్, పల్లె సురేందర్ ,మురళీకృష్ణ ,వెంకట్ రెడ్డి రమేష్ పులిపాక శంకర్ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు సంఘం రెండు కళ్ళ విధానం మానుకోవాలి

## సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు

## తుమ్మల రాజారెడ్డి



**గోదావరిఖని, జనంసాక్షి :**గుర్తింపు సంఘం ద్వంద్వ వైఖరి అవలంబించే విధానాలు మానుకోవాలని గతం లోనూ లాభాల విషయంలో ముఖ్యమంత్రి పక్కనే ఉండి చెక్కులు ఇచ్చి మరి, బయటికి వచ్చి మేము ఖండిస్తున్నాం అనడం, తాజాగా కార్మికులను తొలగించేందుకు 100 నుండి 150 మస్టర్లకు పెంచిన అంశాన్ని స్వాగతిస్తున్నామంటూ పత్రికలలో ప్రకటనలు ఇవ్వడం ఆ తర్వాత కార్మికుల నుండి వ్యతిరేకతను గమనించి ధర్నాలకు పిలుపునివ్వడం వంటి విధానాలు గుర్తింపు సంఘంకు సరికాదని, రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి తీవ్రంగా ఖండిం చారు, స్ట్రక్చరల్ సమావేశంలో యాజమాన్యాన్ని నిలదీయకుండా బహి ష్కరించి బయటికి రావడం వలన ఏం సాధించారని ప్రశ్నిస్తున్నాం అన్నారు, రిటైర్మెంట్ కు దగ్గరికి వస్తు దరఖాస్తు చేసుకున్న కార్మికులకు రెగ్యులర్ మెడికల్ బోర్డు నిర్వహించడం లేదని, ఫిట్ అయిన వారికి అపాయి ంట్మెంట్ లెటర్లు ఇవ్వకుండా ఆలస్యం చేస్తున్నారని, సంవత్సరం క్రిందట నోటిఫికేషన్ ఇచ్చిన క్లరికల్ పరీక్ష నిర్వహిం చకున్నా పట్టించుకోవడంలేదని, ప్రతినెల డ్యూటీలు చేస్తూ ఒక్క నెల 16/20 డ్యూటీలు చేయని కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించే విధానాన్ని తెస్తు న్న అంశాలను గుర్తింపు సంఘంగా యాజమాన్యం దగ్గర కూర్చుని పరిష్కరించకుండా కార్మికుల సానుభూతి పొందేం దుకు ధర్నాల పేరుతో కాలయాపన చేయడం మానుకొని కార్మికుల సమస్యలపై అన్ని సంఘాలను కలుపుకొని పోరాటాలకు పిలుపుని వ్వాలని డిమాండ్ చేస్తున్నాము. యాజమాన్యం సర్క్యులర్ ఇస్తే మా గొప్పతనం అని చెబుతూ సమస్యలు పరిష్కారం కాకపోతే ప్రభుత్వ సంఘం ఆపుతుందని ప్రతిపక్షాలు విమర్శించడమే పనిగా పెట్టుకు న్నారని విమర్శించడమే తప్ప చిత్తశుద్ధితో కార్మిక సమస్యల పరిష్కారం కొరకు సాధించలేమని బుద్ధి తెచ్చుకొని అన్ని సంఘాలు ఐక్యంగా యాజమాన్యంపై పోరాడి కార్మిక సమస్యలను పరిష్కరించుకొని సంస్థకు రావాల్సిన బకాయిలను ఇప్పించుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి కొత్తగనుల సాధనకు ముందుండి అన్ని సంఘాలను కలుపుకొని పెద్దన్న పాత్ర పోషిస్తూ జేఏసీ ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఆర్జీవన్ అధ్యక్షులు ఆరేపల్లి రాజమౌళి, దాసరి సురేష్, వంగల శివరామిరెడ్డి, సానం రవి, పెనుమల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలి

## ఏఐటియుసి పిట్ సెక్రటరీ దాసరి శ్రీనివాస్ డిమాండ్



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి సంస్థ లో సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అర్జీ వన్ ఏరియా ఎఐటియుసి సివిల్ డిపార్ట్ మెంట్ పిట్ సెక్రటరీ దాసరి శ్రీనివాస్డిమాండ్ చేశారు. అర్జీ వన్ సివిల్ డిపార్ట్ మెంట్ కార్యాలయం లో గురువారం మేనేజ్ మెంట్ ట్రైనీ (సివిల్) ప్రణీత్ కుమార్ కు అయన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎఐటియుసి యూనియన్ కేంద్ర నాయకత్వ ఆదేశాలమేరకు సింగరేణి కార్మికుల సమస్యలనుపరిష్కరించాలని సింగరేణి అధి కారి కి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. మెడికల్ బోర్డు వెంటనే ఏర్పాటు చేసి, పాత విధానంలోనే ఇన్వాలిడేషన్ నిర్వహించాలని కోరారు.మెడికల్ ఫిట్ ఐన డిపెం డెంట్ లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలన్నారు.సింగరేణి ఉద్యోగుల సొంత ఇల్లు పథకం ను అమలు చేయాలన్నారు. అలవెన్స్ (పెర్క్స్) పై విధించే ఆదాయపన్ను (ఇన్కమ్ టాక్స్)ను కోల్ ఇండియా మాదిరిగా యాజమాన్యమే భరించాలని అయన డిమాండ్ చేశారు.క్రమశిక్షణ చర్యల కోసం 150 మస్టర్లు చేయాలనే సర్క్యులర్ ను యాజమాన్యం వెంటనే రద్దు చేయాలన్నారు. అదేవిధంగా ప్రతి నెలా అండర్ గ్రౌండ్ వారికి 16 మస్టర్లు, సర్ఫేస్ లో 20 మస్టర్లు లేని వారికి కౌన్సిలింగ్ జరిపే విధానాన్ని రద్దు చేయాలని కోరారు.దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షను తక్షణమే నిర్వహించాలన్నారు.కార్మికుల సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు బిట్టి వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ అటికేటి రాజు, మేకల లింగయ్య,దొరగాండ్ల మల్లయ్య, శ్రీనివాస్ రావు(క్లర్క్), రామక్రిష్ణ రెడ్డి,తోట చెంద్రయ్య, మహెశ్, బిక్షపతి, రవీందర్, రమేష్,మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## సిసిఐ ద్వారా ఎకరాకు 12 క్వింటాళ్ళ పత్తిని కొనుగోలు చేయాలి

## తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో.కన్వీనర్ చెల్పూరి రాము



**జమ్మికుంట, నవంబర్ 6 (జనం సాక్షి):**కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన పత్తి పంట ను సి సి ఐ ద్వారా ఎకరాకు 12 క్వింటాళ్ళ పత్తి ని కొనుగోలు చేయాలని తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చెల్పూరి రాము డిమాండ్ చేశారు.గురువారం రోజున జమ్మికుంటలో తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో.కన్వీనర్ చెల్పూరి రాము మాట్లాడుతూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విధించిన నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం రైతుల నుండి కేవలం 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామనడం రైతులను మోసం చేయడమేనని అన్నారు. ప్రభుత్వమే నిర్ణయించిన నిబంధనలను ప్రభుత్వమే నీరుగార్చుతూ కార్పొరేట్ వ్యాపారులకు లాభాలు చేకూర్చేందుకు కుట్ర పన్నుతున్నదని కష్టపడి పంట పండించిన రైతుల కడుపు కొడుతున్నారని ఈ నిర్ణయం సరైంది కాదని దీనివల్ల రైతులు తమ పంటను అమ్ముకునే పరిస్థితి లేదని ఇదే అదునుగా దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతుల కడుపు కొట్టే ప్రమాదం ఉందని ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకొని ఎకరాకు 12 క్వింటాల పత్తిని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.వాతావరణం అనుకూలించక సీసీఐకి రైతులు తీసుకొస్తున్న పత్తిలో అధిక తేమ శాతం పేరుతో తక్కువ ధరను రైతుకు చెల్లించి రైతుల కడుపు కొడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి తేమశాతం నిబంధనలను ఎత్తివేయాలని కొరారు.అలాగే రైతులకు ఇబ్బందికరంగా మారిన కంపాస్ కిసాన్ యాప్ వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.కేంద్ర ప్రభుత్వం, సీసీఐ వారు పునః పరిశీలించి పాత పద్ధతి ద్వారానే రైతులకు అనుకూలమైన నిర్ణయాన్ని తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పత్తి రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారన్నారు.

## నిరుపేద కుటుంబ అమ్మాయి పెళ్లికి అండగా నిలిచిన పోచమ్మ యూత్



**ముస్తాబాద్ నవంబర్ 6 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల గోపాలపల్లి గ్రామా నికి చెందిన చింతల శ్వేత అమ్మాయి వివాహానికి అం డగా నిలిచిన పోచమ్మ యూత్ సభ్యులు. ఎదునూరి భానుచందర్ సహకారంతో వారి వంతుగా ఒక పట్టు చీర, దావీరెడ్డి రాజిరెడ్డి , సహకారంతో వారి వంతుగా 50 కిలోల బియ్యం పోచమ్మయూత్ఆధ్వర్యంలోవారికుటుంబానికి ౦అం దచేయడం జరిగింది. ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి ఈ అమ్మాయి వివాహానికి అండగా ఉండాలని పోచమ్మ యూత్ తరపున కోరుకుంటున్నాము అన్నారు

# డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు టాస్క్ పైన అవగాహన కార్యక్రమం



**గంభీరావుపేట నవంబరు 6(జనం సాక్షి) :**ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేటలో టాస్క్ అండ్ కెరీర్ గైడ్ అండ్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ జె శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి అధ్యక్షతన కళాశాలలో మొదటి సంవత్సరం లో చేరిన విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ గా టాస్క్ కరీంనగర్ బ్రాంచ్ రిలేషన్ మేనేజర్ హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రోగ్రాంని చక్కగా సద్వినియోగం చేసుకోవాలని కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లీష్ భాష పైన పట్టు సాధించాలని, ప్రస్తుత డిజిటల్ టెక్నాలజీ కి అనుగుణంగా మార్చుకొని విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా కళాశాలలో విద్యార్థులకు అకాడమిక్ తో పాటు టాస్క్ పైన ఏ కార్యక్రమాన్నైనా నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు హాజరైన రిసోర్స్ పర్సన్ గంగా ప్రసాద్ మాట్లాడుతూ టాస్క్ లో జాయిన్ అయిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, కళాశాలలో చదువుతున్నప్పుడే కాకుండా డిగ్రీ పూర్తి అయిన తర్వాత కూడా టాస్క్ విద్యార్థులకు బయట ఉద్యోగాలకు కూడా తగిన ప్రాధాన్యత ఉంటుందనీ, సెంచరీ ట్రాన్స్ఫరబుల్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, జాబ్ ఓరియెంటెడ్ స్కిల్స్ దీనిలో ఉంటాయని తెలిపారు. టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ జె శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ డీగ్రీ ఒక క్వాలిఫికేషన్ సరిపోదని డిగ్రీ తో పాటు టాస్క్ లో చెప్పే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకున్నట్లయితే ఉద్యోగాలు పొందడం ఈజీ అవుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అధ్యాప కులు డాక్టర్ ప్రభాకర్, పాక ధర్మపురి,డాక్టర్ ఆంజనేయులు, వి. వాణి, డాక్టర్ అడివిష్ణు, డాక్టర్ . సుచరణ్, కృష్ణ ప్రసాద్, దీపిక, జగన్నాథం ,రవీందర్, రమ్య తదితరులు పాలుగోన్నారు.

# సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదలపైన ప్రజలకు అవగాహన కలిగి ఉండాలి

## ముత్తారం ఎస్సై ఎన్ రవికుమార్



ముత్తారం నవంబర్ 06(జనంసాక్షి )సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే, డయల్-100పై అవగాహన కలిగి ఉండాలని ముత్తారం ఎస్సై రవికుమార్ ప్రజలకు సూచించారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సాయం పొందాల్సి వస్తే, వెంటనే డయల్-100కు కాల్ చేయాలని చెప్పారు. గురువారం రోజున మండల మండలం కేషన్ పల్లి గ్రామంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సాయంత్రం సైబర్ నేరాలపై, రోడ్డు ప్రమాదలపైన ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్,ఈ మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే,మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు,పోక్సో కేసుల పర్యవసానాలు,సీసీ కెమెరాల ఉపయోగాలు, రైతులు భూమిని తాకట్టు పెట్టి రుణాలు తీసుకునే సమయంలో మోసపోకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవహగాహన కల్పించారు.రోజు రోజుకు జరుగుతున్న ప్రమాదల గురించి వివరించడంతోపాటు వేగం కన్నా ప్రాణం మిన్న అన్న సంగతిని వాహనదారులు తెలుసుకోవాలని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు. వాహనాలతో రొడ్డెక్కేటప్పుడు తమపై ఆధారపడి కుటుంబాలు జీవిస్తున్నాయనే విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించాలని తెలిపారు. ద్విచక్ర వాహన చోదకులు విధిగా హెల్మెట్‌లు ధరించాలన్నారు. దీనిపై విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విగించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్సై సత్తయ్య,సిబ్బంది వెంకట్ రెడ్డి, సుమంత్ రెడ్డి రాజ్ కుమార్, తోపాటు తదితరులుపాల్గొన్నారు

# బోల్తా కొడుతున్న వరి ధాన్యం లోడ్ ట్రాక్టర్లు... డ్రైవరన్న జాగ్రత్త



## రేకొండ,ముల్కనూర్ లోడ్ తో వెళ్తున్న ట్రాక్టర్ల బోల్తా

## త్రుటిలో తప్పిన పెనుప్రమాదం

**చిగురుమామిడి నవంబర్6 (జనంసాక్షి):**తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామాల్లో ఎక్కడ చూసినా రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారయింది.గ్రామాల్లో రైతులు పండించిన వరి పంటను ఆయా గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు తరలిస్తున్న తరుణంలో ట్రాక్టర్ల డ్రైవర్లు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఎక్కడ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో బిక్కుబిక్కుమంటూ ట్రాక్టర్ల డ్రైవర్లు మిల్లులకు వరి ధాన్యాన్ని తరలిస్తున్నారు.ఇటీవల మండలంలోని రేకొండ గ్రామంలో ని మత్తడి వద్ద వరి ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా కొట్టింది.ఈ ఘటనలో ప్రమాదవశాత్తు అక్కడ ఎవరూ లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు.చిన్న ముల్కనూర్ గ్రామంలో వరి ధాన్యం లోడ్ చేసుకొని రోడ్ ఎక్కుతుండగా ట్రాక్టర్ డబ్బా ధాన్యం బస్తాలతో సహ బోల్తా కొట్టింది.రోడ్డుపై ఎవరు లేకపోవడంతో ఇక్కడ కూడా ప్రాణాపాయం తప్పిందని చెప్పవచ్చు.ఓగులాపూర్ గ్రామం నుండి వరి ధాన్యం లోడు వేసుకొని వస్తున్న ట్రాక్టర్ గాగిరెడ్డిపల్లె సంగోజుపేట చెరువు మత్తడి వద్ద కుప్పకూలింది.ఇలాంటి సంఘటనలతో ట్రాక్టర్ డ్రైవర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు.వరుస వర్షాలతో రోడ్లు దెబ్బతిని అక్కడక్కడ ట్రాక్టర్లు దిగబడడంతో పాటు, బోల్తా కొడుతున్నాయి.వరి ధాన్యం లోడుతో వెళ్లే ట్రాక్టర్ డ్రైవర్లు జాగ్రత్తగా వెళ్లాలని, వాహనాల రద్దీతో రోడ్డు దిగేముందు,కొనుగోలు సెంటర్ల వద్ద నుండి రోడ్లు ఎక్కే సమయంలో నిర్లక్ష్యం వహించకుండా చాలా జాగ్రత్తగా మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని ప్రజలు కోరుతున్నారు.చిగురుమామిడి మండలం నుండి దాదాపు 25కిలోమీటర్ల దూరంలో మిల్లులను అలాట్మెంట్ చేయడంతో ప్రధాన రహదారులపై భద్రంగా వెళ్లి రావాలని రైతులు కోరుతున్నారు.ఇటీవల రేణికుంట సమీపంలో ఆర్టీసీ బస్సు వరి ధాన్యం లోడుతో వెళ్తున్న టాక్టర్ ను ఢీ కొట్టిన ఘటన తెలిసిందే. చిన్న చిన్న నిర్లక్ష్యాలతో ప్రమాదాలకు కారణం కాకూడదని ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.

# సురభి శ్రీధర్‌కు నంది అవార్డు ప్రధానం



**గోదావరిఖని, జనంసాక్షి :** వెలు గు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్య క్రమాలకు ఆసియా ఇంటర్నే షనల్ కల్చరల్ రిసర్చ్ స్ఫూర్తి అకాడమీ, స్ఫూర్తి ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఆధ్వ ర్యంలో, బుధవారం రాత్రి హైదరాబాద్ ఆర్టీసీ ఎక్స్ రోడ్ ముషీరాబాద్ లోని సిటీ కల్చర్ ఆడిటోరియంలో. వివిధ రంగాలలో సేవలందించిన సామాజిక సేవకులకు జాతీయస్థాయి అవార్డులు ప్రధానం చేశారు దీనిలో భాగంగా వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ సురభి శ్రీధర్ చేస్తున్న సేవలను గుర్తించి ప్రముఖుల చేతుల మీదుగా సంస్థ నిర్వాహకులు డాక్టర్ ఆకుల రమేష్ నంది అవార్డు సు సురభి శ్రీధర్ కు అందించారు. అనంతరం సురభి శ్రీధర్ మాట్లాడారు. తమ సంస్థ ఆధ్వర్యంలో ఎంతో మంది నిస్సహాయులకు దాతల సహకారంతో సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. తను తీసుకుంటున్న ప్రతి అవార్డు తను చేస్తున్న సేవా కార్యక్రమాలకు సహాయం అందిస్తున్న ప్రతి ఒక్కరికి అంకితం చేస్తున్నానని తెలిపారు. సురభి శ్రీధర్ కు నంది అవార్డు రావడం పట్ల పలురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుకుం టున్నానని సురభి శ్రీధర్ తెలిపారు.

# రేషన్ బ్యాగుల పంపిణీ

## అర్హులందరికీ రేషన్ కార్డులు: మల్లప్ప పటేల్



**పెద్ద కొడప్గల్ నవంబర్ 06 (జనంసాక్షి):** అర్హులందరికి రేషన్ కార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్ అన్నారు. గురువారం మండలంలోని కాటేపల్లి గ్రామ రేషన్ దుకాణం వద్ద రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేతి సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు లబ్ధిదారులకు సన్న బియ్యం అందిస్తుందని తెలిపారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ అశోక్ పటేల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొహిద్దిన్ పటేల్, నాయకులు సరిచంధ్, మొగలాగౌడ్, పర్వయ్య, గంగాగౌడ్, చందర్, బాల్రాజ్, పర్వయ్య, భార్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఐ దంపతులు

**సదా శివనగర్ నవంబర్ 6 (జనం సాక్షి)**సదాశివ నగర్ కామారెడ్డి జిల్లా మండలం బొంపల్లి గ్రామ శివారులోని అంబరీష్ గుట్టపై గల శివాలయంలో సదాశివ్ నగర్ సిఐ సంతోష్ కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దంపతులను శాలువాతో సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి ,సభ్యులు విట్టల్ రావు, రమేష్ , పద్మాజివాడ సింగల్ విండో చైర్మన్ గంగాధర్ ,పూజారులు శివకుమార్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్లకి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించండి

### మండల సిపిఎం పార్టీ శాఖ విజ్ఞప్తి



**వేములవాడ, నవంబర్ 6 (జనంసాక్షి):** వేములవాడ మున్సిపల్ పరిధిలోని 3 వ వార్డు లక్ష్మీపురం నుండి అయ్యోరు పల్లి, రామన్నపేట, రత్నంపేటకు వెళ్లే రహదారి మధ్యలో రోడ్డుకు ఇరువైపులా పనికిరాని తుమ్మ చెట్లు, పిచ్చి చెట్లు రోడ్డుకు ఆనుకొని ఉండడంవల్ల ఇటువైపుగా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురుజాల శ్రీధర్ విలేకరులకు తెలిపారు. రాత్రి సమయంలో అయితే పెద్ద వాహనాలు వస్తే ద్విచక్ర వాహనదారులకు వెళ్లే పరిస్థితి లేకుండా ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి అన్నారు. వివిధ గ్రామాల నుండి రైతులు వేములవాడ పట్టణానికి పాలు, కూరగాయలు తీసుకుపోతుంటారు రోడ్డు ప్రమాదాల వల్ల కూరగాయలు నేలపాలు చేసుకుని తిరిగి వెళుతున్న సందర్భాలు ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు కు ఇరువైపులాఉన్న పనికిరాని చెట్లను తొలగించి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ శాఖ తరపున ప్రభుత్వ అధికార యంత్రంగానికి, రోడ్ల భవనాల శాఖ అధికారి యంత్రాంగానికి పత్రికా ముఖంగా తెలిపారు.

## రాష్ట్ర స్థాయి ఎస్జీఫ్ కబడ్డీ కి పెట్ సంగం విద్యార్థులు



గాంధారి, నవంబర్ 06 (జనం సాక్షి)రాష్ట్ర స్తాయి కబడ్డి అండర్ 17 బాల బాలికలకు పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెట్ సంగం విద్యార్థులు భుక్య అర్జున్, బానోత్ ఉష ఎంపిక అయినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. బుదువారం ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి జిల్లా కబడ్డి పోటీల్లో అద్భుత ప్రదర్శనతో వీరిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు, ఈ నెల 8 నుండి భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో ఎద్దుల బయ్యారం, పి పినపాక ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగే పోటీలో వీరు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కు ప్రాతినిధ్యం వహిస్తారు, ఎంపిక అయిన పాఠశాల క్రీడాకారులకు ప్రధానోపాధ్యాయుడు కుమార స్వామి గ్రామస్థులు అభినందించారు.

## తడి ఆరని కళ్ళు



**ముస్తాబాద్ నవంబర్ 6 (జనం సాక్షి)**పెద్దమ్మ కొడుకు పెండ్లి కి అందంగా తయారై అల్లరి అల్లరి చేసి అందరి చూపులు తమవైపే తిప్పుకునేలా చేసిన ఆ అమ్మాయిలేమై పోయారో.మల్లీ కనపడలేదు.అయ్యో తెల్లారి శవాలయ్యి తేలారట కంకర కుప్పలో. బస్సెక్కిచ్చిన బాపు ఆశీర్వదించి పంపిన అమ్మ .విగత జీవులుగా పడిఉన్న కన్న బిడ్డల రూపాలను ఎలా మరిచిపోగలరు.తనూషా సాయిప్రియా నందిని.పదే పదే గుర్తుకొచ్చి.అమ్మా నాన్నల దుఃఖానికి అంతం అనేదే లేకుండా పోయింది. ఎవరి దిష్టి తగిలిందో ఆ చిన్నారి తల్లులకు ముగ్గురు అక్కా చెల్లెల్లు మురిపించి నంత సమయం పట్టలేదు అది మరిపించేందుకు. ప్రసవానికి పుట్టింటికి వచ్చిన షేక్ సలేహా.మురిపెంగా.అమ్మతనంతో తను కన్న మొదటి బిడ్డలో భర్త రూపాన్నే ఊహించుకుంది. పాపని ఆప్యాయంగా నిమురుతూ బస్సులో కూర్చుందిఎప్పుడు తన భర్త ధగ్గర కి చేరుకుంటానా అని కళలు కంటూ.షేక్ వాహిద్ ను తలుస్తూ.అబ్బా కే సాత్ దో గంటమే బస్ మే చడుంగా.అన్న చివరి మాటనే మిగిలింది. ఆత్రంగా ఎదిరిచూస్తున్న శేక్ వాహిద్ కుఒక కల్పన ఒక తారీబాయి .చిన్నారి అఖిల .ఒక తల్లి నాగమణి .ఒక రైతు హన్మంతు ముస్లిం సోదరుడు ఖాలీద్ ఒక తబస్సుమ్ జాన్ .బస్సు డ్రైవర్ దస్తగిరి ఒక చిన్నారి వెంకటమ్మ ఒక సోదరి లక్ష్మి మరొక తమ్ముడు బందెప్ప .ఒక 40 రోజుల పాప ఫాతీమా.మరో చిన్నారి తల్లి ముస్కాన్.బతుకుదెరువు కోసం వచ్చి.జీవితమే బలిచేసుకుని ఎందరో చావులకు కారణమైన ఆకాష్ కాంబ్లే.ఇలా ఎందరో బలైయ్యారు. వారిని తలుచుకొని గుండెలవిసేలా రోదిస్తున్న కుటుంబ సభ్యులు.రహదారులు రక్తమోడుతు న్నాయి.ఎందరో అమాయకులు ప్రాణాలు వదులుతున్నారు. వారికుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇది ప్రకృతి వైపరీత్యం కాదు. కొందరి పైత్యానికి పరాకాష్ట మాత్రమే.చట్టాలు కఠినం చేయాలి ఉన్నోడికి ఒక న్యాయం లేనోడికి మరొక న్యాయం కాకూడదు. చేవెళ్ల రోడ్డు లాగే దేశంలోని చాలా రోడ్లమీద.ఉన్నోడి రాజ్యం నడుస్తుంది లేనోల్ల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. కండ్లు మూసుకుని రాజ్యమేలుతున్న ప్రభుత్వాలు ఇకనైనా కండ్లు తెరవాలి. నాణ్యమైన రోడ్లు నిర్మించాలి, వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలివాహనాలపై కఠినమైన షరతులు విదించి ప్రజలను రక్షించాలి.

## దొంగలను పట్టుకున్న ఎస్ఐని అభినందించిన డిఎస్పి




**ముస్తాబాద్ నవంబర్ 6 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం లో గురువారం మండల ఎస్సై సిహెచ్ గణేష్ తన సిబ్బందితో బంధనకల్ గ్రామ శివారులో సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు టీవీఎస్ ఎక్సెల్ బండ్లపై అనుమానస్పదంగా తిరుగుతుండగా వారిని పట్టుకుని విచారించగా పర్వతం శ్రీను సం35, దుబ్బాక బాలసంతా నూనె సాయికుమార్ 23 సం అని తెలిపారు .పాత ఇనుప సామాన్లు కొని అమ్మడం వలన వచ్చిన డబ్బులు వారి కుటుంబ పోషణకు వారి జల్సాలకు సరిపోవటం లేదని ఎలాగైనా సులువుగా డబ్బులు సంపాదించాలని వారు ఎలక్ట్రికల్ మోటార్లు కరెంటు వైర్లను రాత్రి సమయంలో దొంగలించి అమ్ముకోవాలని నిర్ణయించుకొని ఇట్టి విషయాన్ని వారికి తెలిసిన బడే అనిల్ గ్రామం సంగుపల్లి, గజ్వేల్ మోతె సాయిలు గ్రామం సరుకుల అని వారితో చెప్పగా కూడా దొంగతనం చేయుటకు ఒప్పుకున్నారు వీరు నలుగురు కలిసి 2 తేదీన తెర్లుమద్ది శివారులోని అర్జున్ స్టోన్ క్రషర్ లో దొంగతనంగా ప్రవేశించి 3 సెల్ ఫోన్లు ఎత్తుకు వెళ్లారని అదే రోజు ముస్తాబాద్ శివారులోని శ్రీ తిరుమల రైస్ మిల్ నందు 4 కరెంట్ మోటర్లు ఎత్తికి వెళ్లారు ఆ తరువాత మరల తేదీ 21 10 2025 రోజున తెర్లమద్ది లోని అర్జున్ స్టోన్ క్రషర్ లోకి ప్రవేశించి రాత్రి సమయంలో 7 టిప్పర్ బ్యాటరీలు, 1 ట్రాక్టర్ బ్యాటరీ, స్టోన్ కట్టర్ సీజన్ 2, బీటీ లింక్ చైన్లు 2 మరియు ఇతర ఐరన్ సామాన్లు ఎత్తుకెళ్లినారు అని వీటితో పాటుగా ముస్తాబాద్, పోతుగల్, మద్దికుంట, చీకోడ్, మొర్రాపూర్ ఇంకా చాలా గ్రామాలలో వ్యవసాయ బావుల వద్ద గల కరెంటు మోటార్లను ఎత్తుకెళ్లినారని ఎత్తుకెళ్లిన వస్తువులను అమ్మట గురించి తీసుకపోవుటకు పర్వతం శీను బాలసంత నూనె సాయికుమార్ అనువారు వారి యొక్క టీవీఎస్ ఎక్సెల్ బండ్ల మీద బంధనకల్ కు రాగా వారిని పట్టుకొని వారి వద్ద నుండి దొంగలించిన 2 సెల్ ఫోన్లు, 7 టిప్పర్ బ్యాటరీలు, 1 ట్రాక్టర్ బ్యాటరీ, 2 స్టోన్ కట్టర్ సీజిల్, 2 బిటి లింకు చైన్లు, 6 కరెంటు మోటార్లు మొత్తం రికవరీ చేసిన సొత్తు విలువ అందాదుగా 4,07,000 రూపాయల విలువ ఉంటుందని సిరిసిల్ల డిఎస్పి కె చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు దొంగతనం చేదించినందుకు గాను ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్ ని కానిస్టేబుల్ సిహెచ్ రాజశేఖర్, టి నరేష్, ఎండి కాసింలను డిఎస్పి అభినందించారు మిగతా నేరస్తులు పరారీలో ఉన్నారని పత్రికా ప్రకటనలో తెలిపారు.

## మద్యం సేవించి,నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు



వేములవాడ, నవంబర్ 6 (జనంసాక్షి):రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు,వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు వేములవాడ పట్టణ పరిధిలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో హెవీ వెకిల్స్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన నియమలపై దిశ నిర్దేశం చేసిన వేములవాడ అదనపు ఎస్పీఈస ందర్భంగా వేములవాడ అదనపు ఎస్పీ మాట్లాడుతు ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరిస్తు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ రోడ్డు ప్రమాదాలు నివారించాలని పిలుపునిచ్చారు.నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ,కండిషన్ లో లేని వాహనాలు నడపటం వల్ల నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించి చాలామంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారన్నారు.ముఖ్యంగా ర్యాష్ డ్రైవింగ్,మద్యం సేవించి వాహనాలు నడపడం,ఓవర్ లోడ్,రాంగ్ రూట్లో ప్రయాణించడం ,కండిషన్ లో లేనటువంటి వాహనాలు నడపటం లాంటి తప్పిదాలతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు.భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు దూర ప్రయాణం చేసే సందర్భల్లో సరైన విశ్రాంతి తీసుకోవాలని దీని వల్ల ప్రమాదాలు నివారించవచ్చని,ప్రతి వాహనదారుడు వాహనాల కండిషన్ ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలి అన్నారు. పరిమితికి లోబడి వాహనాలు లోడ్ చేసుకోవాలని,మద్యం సేవించి,సెల్ ఫోన్ మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,డ్రైవింగ్ అనేది వృత్తి మాత్రమే కాదని, అది అనేకమంది కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడి ఉందని గుర్తు చేశారు.ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలని సూచించార ప్రతిజ్ఞ చేశారు.అంతకుముందు తిప్పపూర్ బస్టాండ్ లో వాహనాలు తనిఖీ చేస్తుండగా నిబంధనలకు విరుద్ధంగా,నిర్లక్ష్యంగా టిప్పర్ లో డస్ట్ తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసి స్టేషన్ కి తరలించడం జరిగింద న్నారు.ఈ సమావేశంలో పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్.ఐ లు రామ్మోహన్, రాజు,అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ముత్తారం ఎస్సై రవికుమార్



**ముత్తారం నవంబర్ 06(జనంసాక్షి)** విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రవికుమార్ తెలిపారు.ముత్తారం మండలం లోని ఆదర్శ ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలలో సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సెల్‌ఫోన్ వినియోగం పెరిగిపోయిందన్నారు. ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నారని తెలిపారు. బ్యాంక్ ఖాతా, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షనుకు సెల్ నంబర్ అవసరంగా మారిందన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు ప్రజలకు ఏదో ఒక ఆశ చూపి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. సైబర్ నేరాలు, ర్యాగింగ్,మత్తు పదార్థాలు పట్ల యువత, తీసుకోవాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఎటిఎం ఫిన్ నంబర్, సివివి నంబరు, బ్యాంకు ఖాతా వివరాలు అడితే చెప్పరాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ జి ఎల్ ఎన్ రావు తోపాటు అధ్యాపకులు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది తదితరులు

## నూతన కమిటీ ఎన్నిక

**ముత్తారం నవంబర్ 06(జనంసాక్షి )**ముత్తారం మండలం ఇప్పలపల్లి (రామకృష్ణాపూర్) గ్రామంలో యూత్ కాంగ్రెస్ కొత్త గ్రామ కమిటీని శుక్రవారం ఏర్పాటు చేశారు. రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు, ఆదేశాల మేరకు మం డల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ కమిటీ లో సిద్ధుల అనిల్ అధ్యక్షుడిగా, కలెగూర సాగర్ ఉపాధ్యక్షుడిగా, సోగులు రమాకాంత్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ యూత్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.



## ఓడేడ్ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామంలో పారిశుధ్యం నిర్వహణ పనులు



**ముత్తారం నవంబర్ 06(జనంసాక్షి)**పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు,డిపివో వీరబుచ్చయ్య సూచనల ప్రకారం ఈనెల మూడవ తేదీ నుండి 11వ తేదీ వరకు ప్రత్యేక కార్యచరణ చేపట్టడం జరుగుతుందని. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా గురువారం ఓడేడు గ్రామపంచాయతీ పరిధిలోపంచాయతీ కార్యదర్శి బుర్ర రాజేందర్ ఆధ్వర్యంలో గ్రామంలోని రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కల తొలగింపు ప్లాస్టిక్ వస్తువుల సేకరణ సెగ్రిగేషన్ షెడ్ నిర్వహణ,ఆన్లైన్ సిటిజెన్ సర్వీసెస్, వాటర్ ట్యాంకుల పరిశుభ్రత, పైప్లైన్ లీకేజీల మరమ్మత్తులు, క్లోరినేషన్,ఇంటి పన్ను వసూలు,వృత్తి వ్యాపార పన్ను వసూలు తోపాటు గ్రామపంచాయతీ నుండి అందించే మౌలిక వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ ప్రభాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్,సిబ్బంది పద్మ సారయ్య రవీందర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## ఈ నెల 17న చలో ఢిల్లీ



సదా శివనగర్ నవంబర్ 6 (జనం సాక్షి). మండలంలోని పద్మాజివాడి ఎక్స్ రోడ్డు వద్ద మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయి పై దాడి చేసిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేసి తిట్టపరమైన శిక్షించాలని ఈనెల 17వ తారీకు రోజున తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ఒక్కొక్క జిల్లా చొప్పున వెయ్యి మంది ఢిల్లీకి తరలించాలని మందకృష్ణ మాదిగ పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ మేరకు సదాశివనగర్ మండలం పద్మా జీవాడి సదాశివ నగర్ మండల్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఢిల్లీకి పోవడానికి మన మండల నుండి కనీసం 50 మంది ముందుకు వచ్చిన రూ. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కత్తి పద్మారావు గారు కామారెడ్డి జిల్లా మాజీ జిల్లా కార్యదర్శి కొత్తోల్ల యాదగిరి గారు జిల్లా నాయకులు పెద్దపురి గంగన్న , బాన్సువాడ మండల్ సీనియర్ నాయకులు డివిజన్ అధ్యక్షులు కొక్కొండ దాకయ్య, బొంపల్లి భూమేష్, పెద్దపురి విట్టల్, పరువయ్య, చిన్న లింగం, ప్రభాకర్ ,సిహెచ్ శీను, సిహెచ్ రాజయ్య పాల్గొన్న రు.

## పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు బండి సంజయ్ మరో కానుక



**సైదాపూర్ నవంబర్ 6 (జనం సాక్షి)** కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఫీజు భారం కాకూడదని వాళ్ల ఉజ్జల భవిష్యత్తుకు తన వంతు సాయంగా ఈ ఏడాది పదవ తరగతి పరీక్ష ఫీజును తన వేతనం నుండి దాదాపు 15 లక్షల రూపాయలను చెల్లిస్తానని చెప్పడం గొప్ప వరంగా భావిస్తున్నామని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దంచనాల శ్రీనివాస్ పేర్కొన్నారు భారతదేశాన్ని అభివృద్ధి పథం పట్టిస్తున్న గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రేరణతో వికసిత్ భారత్ కల సాకారం చేయడంలో తన వంతుగా ఇలాంటి గొప్ప నిర్ణయాలు తీసుకోవడం కరీంనగర్ పార్లమెంట్ ప్రజలు నిజంగా గొప్పవారని మండల అధ్యక్షులు అన్నారు



## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

**సైదాపూర్ నవంబర్ 6( జనం సాక్షి)** హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ హుజురాబాద్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బాపు పూలే తెలంగాణ వెనుకబడిన తరగతులు సైదాపూర్ మండల పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న 62 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఎం జె పి టి బి సి డబ్ల్యు ప్రిన్సిపాల్ ఆఖ్యారపు రాణి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరముల నుండి మన ఎం జె పి పాఠశాల నందు పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడులు పంచడం జరుగుతుంది అలాగే ఈ సంవత్సరం కూడా పంచుతున్నారు అలాగే, గణితము మరియు సైన్సు సబ్జెక్టులలో టాలెంట్ టెస్ట్ లు నిర్వహించి బహుమతులు అందించడం, డిక్షనరీలు ఇవ్వడం లాంటివి చాలా కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ సెక్టార్ లో చదివే విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారని . సమాజంలో కూడా చాలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మధురమ్మ ట్రస్టు సేవలు అభినందనీయం, అని అన్నారు . ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం బి రమేష్, రాజేందర్ రెడ్డి, శ్రీధర్, ఆదిత్య, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామానికి చెందిన వడ్లకొండ రాజమణి కి 2.50 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. రాజామణి నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2.50 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు గురువారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన దాసరి సాత్విక



**సిరిసిల్ల టౌన్ నవంబర్ 6 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక వైశ్య భవన్ లో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల సిరిసిల్ల లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని 12-14 వయస్సు విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకావత్ మోతిలాల్, ఉపాధ్యాయ బృందం సాత్వికను ప్రత్యేకంగా అభినందించారు. కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు చదువు తో పాటు కోకరీకులర్ కార్యక్రమాలలో ఉన్నత స్థానంలో నిలవడం పాఠశాలకు గర్వకారణమని అన్నారు. విద్యార్థిని ఎంపికకు కృషిచేసిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దేవత ప్రభాకర్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ పాకాల శంకర్ గౌడ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నిక ప్రచారంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి



**ముస్తాబాద్ నవంబర్ 6( జనం సాక్షి)** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారికి మద్దతుగా వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారితో సిరిసిల్ల నియోజకవర్గం ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి నాయకులు కలిసి గడప గడపకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఓటర్లను కలుసుకొని ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు. కాంగ్రెస్ గెలుపుతోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు గజ్జల రాజు, గుండెల్లి శ్రీనివాస్, బాల్రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన పోతుగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు



**ముస్తాబాద్ నవంబర్ 6( జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం నామా పూర్ .చికోడ్. మద్దికుంట మోహిని కుంట. వెంకటరావుపల్లి. గ్రామా లలో కొనుగోలు కేంద్రాలను సంద ర్శించారు మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెనువెంటనే ధాన్యం కొనుగోలు చేసి కేటాయించిన రైస్ మిల్లులకు ధాన్యాన్ని వెంటనే తరలించాలని కొనుగోలు కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజే యడం జరిగింది. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు లారీల సమస్య ఉందని తెలియజేయడం జరిగింది, సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి వెనువెంటనే లారీలను పంపించాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కదిరే సత్య గౌడ్, మామిళ్ళ శ్రీకాంత్, నా రోజు సతీష్ , సీసీలు సిఏలు, మహిళా సంఘాల అధ్యక్షులు మహిళలు సెంటర్ నిర్వాహకులు హమాలీలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## సమ్మక్క-సారక్క జాతరకు ఏర్పాట్లు



**గోదావరిఖని, జనంసాక్షి:**రామగుండం నియోజకవర్గంలోని నగరపాలక సంస్థ పరిధి జనగామ శివారు గోదావరి నది ఒడ్డున శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రత్యేక దృష్టి సారించి ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు ఐదు కోట్ల రూపాయలతో ప్రత్యేక కార్యాచరణతో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లలో నిమగ్నమై అధికారులను పురమాయించి డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలని ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని సమ్మక్క జాతర ఆలయ కమిటీ చైర్మన్ పిన్నింటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సింగరేణి మూడు కోట్ల రూపాయలు, ఎన్టిపిసి 57 ల క్షలు, ఆర్ ఎఫ్ సి ఎల్ 35 లక్షలు కాగా మిగతా ఏర్పాట్లకు రామగుండం నగర పలక సంస్థ ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధి చేపడుతున్నట్లుగా పేర్కొన్నారు. కాగ నిత్యం రామగుండం నగర అభివృద్ధి కాంక్షించే నాయకులు దీటి బాలరాజు, పోలాస శ్రీనివాస్ ల పర్యవేక్షణలో డిసెంబర్ లోగా సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు అభివృద్ధి చేయాలనే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ఆకాంక్షమేరకు అనునిత్యం అభివృద్ధికి సహకరిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎన్నికల సందర్బంగా మెట్ పల్లి కాంగ్రెస్ నాయకుల ప్రచారం

**మెట్ పల్లి,నవంబర్ 6(జనంసాక్షి)**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ టిపిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజీత్ రావు ఆదేశాల మేరకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు హిమాంగూడ లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.చేతి గుర్తు పై ఓటు వేసి నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, ప్రజాసేవ పట్ల కట్టుబాటున్న నాయకుడిగా నవీన్ యాదవ్ ను గుర్తించారని, ఆయనను విశ్వసించి గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. నవీన్ యాదవ్ విజయం నియోజకవర్గ అభివృద్ధికి కొత్త ఊపును ఇస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై గట్టి విశ్వాసం ఉంచారని, ఆ నమ్మకం ఈ ఎన్నికల్లో ఓట్ల రూపంలో ప్రతిబింబిస్తుందని తెలిపారు. నవీన్ యాదవ్ విజయం ఆ ప్రజా



విశ్వాసానికి నిదర్శనంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారుఈ కార్యక్రమములో కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాకిటి సత్యం రెడ్డి మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా, సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందే మారుతి కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కోరే రాజకుమార్, మహమ్మద్ జాఫర్ రాజేందర్, రాజేష్ సాయిబుద్దీన్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

**గంభీరావుపేట నవంబరు 6 (జనంసాక్షి ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మల గ్రామంలో ఉన్నటువంటి గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనం అకస్మాత్తుగా తనిఖీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ ఎమ్మార్వో మారుతి రెడ్డి గురువారం రోజు తనిఖీ చేశారు, పిల్లలకు మధ్యాహ్న భోజనం పిల్లలకు సరిగా అందిస్తున్నారా లేదా అని అకస్మాత్తుగా తనిఖీ చేపట్టారు.

**వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మార్వో మారుతి రెడ్డి**

గంభీరావుపేట మండలం నర్మల గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మార్వో మారుతి రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ పరిశీలించారు, ధాన్యం మ్యాచరు వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలకుండా చూడాలని, త్వరగా త్వరగా కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి, ఎమ్మార్వో మారుతి రెడ్డి, డైరెక్టర్, రాజనర్సు, రాజు గౌడ్, రాజమల్లు, తదిత రైతులు పాల్గొన్నారు.



## నవంబర్ 15న స్పెషల్ లోక్ అదాలత్

**సుల్తానాబాద్,నవంబర్ 06(జనంసాక్షి) :**

నవంబర్ 15న సుల్తానాబాద్ కోర్టుల్లో స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ తెలిపారు. గురువారం బార్ అసోసియేషన్ న్యాయవాదులతో జడ్జి గణేష్ సమావేశం నిర్వహించారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని కేసులను రాజీ చేసుకోవాలని సూచించారు. మూడు సంవత్సరాల లోపు శిక్ష పడే క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, భూమి తగాదాలు, ప్రమాదాలు, చెక్ బౌన్స్ కేసులు స్పెషల్ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఎజిపి దూడం ఆంజనేయులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, కార్యదర్శి బోయిని భూమయ్య, న్యాయవాదులు ఆవుల లక్ష్మి రాజం, మాదూరి ఆంజనేయులు, ఆకారపు సరోత్తం రెడ్డి, అవునూరి సత్యనారాయణ, వోడ్నాల రవీందర్, జోగుల రమేష్, ఆవుల శివకృష్ణ, చీకటి సంతోష్, నర్సయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, గుడ్ల వెంకటేష్, స్నేహ, రామకృష్ణ పాల్గొన్నారు.



## ప్రజా వేదికలో భాగంగా ఉపాధి హామీ సామాజిక తనిఖీ..

**గంభీరావుపేట నవంబరు 6( జనం సాక్షి ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని మండల కార్యాలయంలో గురువారం రోజు ప్రజా వేదిక లో భాగంగా సామాజిక తనిఖీ నిర్వహించారు,

ఆయా గ్రామాలలో పనులు తనిఖీ చేసి, సదరు తనిఖీ చేసిన నివేధికలు చర్చించుటకు ప్రజా పరిషత్ కార్యాలయమ ప్రెసైడింగ్ అధికారి రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో గ్రామాల వారిగా నివేదికలు చదివి వినిపించగా మని మస్టర్లు దిద్దుబాటు మరియు కొట్టివేతలు ఉండడం వలన పంచాయితీ కార్యదర్శులకు, క్షేత్ర సహాయకులకు రికవరీ రూ.39,367/- లను విధించడం జరిగినది. ఈ కార్యక్రమంలోప బి. శేషాద్రి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎ. రాజేందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికార,రామారావు, జిల్లా విజెలెన్స్ అధికారి, అరుణ్, అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ రాకేష్, అంబుడ్స్ మెన్ టి. నవీన్ కుమార్, క్వాలిటీ ముల్క అరుణ,ఏపీవోవివిధ గ్రామాల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లుఉపాధి హామీ సిబ్బందిపాల్గొన్నారు.

**నామాత్రంగా ప్రజా వేదిక**

ప్రజా వేదిక లో భాగంగా ఉపాధి హామీ సామాజిక తనిఖీ, ముందస్తు మండల ప్రజలకు తెలియకుండానే, ఉపాధి హామీ కూలీలు లేకుండానే, నిర్వహించారని, సామాజిక తనిఖీ జరిగేటప్పుడు, ప్రతి సంవత్సరం ముందస్తు సమాచారం గ్రామాల వారీగా తెలియజేస్తారు, కానీ గురువారం జరిగినటువంటి సామాజిక ఉపాధి హామీ తనిఖీ మాత్రం ఉపాధి హామీ కూలీలకు తెలియకుండానే జరిపారు అని కూలీలు తెలిపారు.

## కరెంట్ షాక్‌కు మూగ జీవి బలి

**పిట్లం నవంబర్ 06 (జనంసాక్షి)**



పిట్లం మండల పరిధిలోని బుర్నాపూర్ గ్రామంలో విద్యుత్ ఘాతానికి ఒక ఎద్దు మృతి చెందింది. గురువారం రోజున రైతు భూమ పోచయ్య తన ఎద్దులను పొలంలోకి మేతకు తీసుకెళ్లాడు అక్కడే అతని వ్యవసాయ భూముల్లో తాడుతో మేత దగ్గర కట్టేసి రైతు తన వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యాడు. మేత దగ్గర కట్టేసిన ఎద్దు తాడు తెంచుకొని ట్రాన్స్ఫార్మర్ దగ్గర మేతకు వెళ్ళింది విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తీగలు తగిలి విద్యుత్ ఘాతానికి గురై అయి అక్కడికక్కడే మృతి చెందింది.

ఈ యొక్క ఎద్దు విలువ సుమారుగా 60 వేలు ఉంటుంది అని రైతు వాపోయాడు.

## పోచారంలో పశు వైద్య శిబిరం

**పెద్ద కొడప్గల్ నవంబర్ 06 (జనంసాక్షి):**

పెద్ద కొడప్గల్ మండలంలోని పోచారం గ్రామంలో గురువారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలాస్ ఓఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పశు వైద్యాధికారి ఆదేశాల మేరకు 186 ఆవులకు, 161 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర రవీందర్, రాజిరెడ్డి, పశు యజమానులు ఉన్నారు.



## ఎంపీ నిధులతో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద బోరు మంజూరు..

- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు ధన్యవాదాలు
- విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యుల సంతోషం

**చిగురుమామిడి నవంబర్ 6(జనంసాక్షి):**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో సుందరగిరి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ వారి యొక్క ప్రత్యేక ఎంపీ నిధుల నుండి బోరు మంజూరు చేయాగ గురువారం రాత్రి బోరు వేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా సుందరగిరి విశ్వబ్రాహ్మణ సభ్యులు,గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.అదేవిధంగా సంఘం తరపున కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు, సహకరించిన బిజెపి నాయకులకు రుణపడి ఉంటామని ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండల విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శ్రీరామోజీ రాజ్ కుమార్,సుందరగిరి విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కందుకూరీ సత్యనారాయణ,ఉపాధ్యక్షులు శ్రీరామోజు రాములు,బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు తులాయిల వెంకటేష్,మాజీ ఉపసర్పంచ్ జంగా శ్రీనివాస్ రెడ్డి,గంధం



సురేందర్,మావురపు శరత్,విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు వెంకటాచారి, శ్రీకాంత్, రాజు, విష్ణు వెంకటేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి

**సుల్తానాబాద్,నవంబర్ 06(జనంసాక్షి) :**
మండలంలోని సుద్దాల ప్రాథమిక పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం సింగిల్విండో చైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశరావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండిం చిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ



చైర్మన్ మి నుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి, మాజీ రైతు బంధు జిల్లా అధ్యక్షులు కాసర్ల అనంతరెడ్డి, పడాల అజయ్ గౌడ్, కల్లెప ల్లి జానీ, నా మనీ రాజిరెడ్డి, మీససత్యనారాయణ, మాజీ సర్పంచ్



సత్యనారాయణ రావు, కొమురవెల్లి చక్రధర్, డైరెక్టర్లు మి నుపాల డి ల్లేశ్వరరావు, వెంగల్ రావు, ఒజ్జ సమత, పుట్ట సదయ్య, మొండయ్య, నాగయ్య, శ్రీనివాస్ తో పాటు రైతులు సంఘ సిబ్బంది సీఈవో సతీష్, అరుణ పాల్గొన్నారు.



## ఆర్జీ-2 జీఎం కార్యాలయంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్

**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 06 (జనంసాక్షి) :**
కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సీఎంపీఎఫ్) ఆధ్వర్యంలో ఆర్జీ-2 ఏరియాలో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపైన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్జీ-2 ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు ప్రారంభించి మాట్లాడారు. పెన్షనర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిభిరంనేడు కూడా కొనసాగుతుందని, రిటైర్డ్ ఉద్యోగులు తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పణ కోసం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మొదటి రోజు కార్యక్రమంలో మొత్తం 82 మంది పెన్షనర్లు తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్లు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ జీగురు రవీందర్, ఏజీఎం (పర్సనల్) పి. అరవింద్‌రావు, డిప్యూటీ పర్సనల్ మేనేజర్లు వంశీధర్, వేణు, వెల్ఫేర్ ఆఫీసర్లు సాయికృష్ణ, అజీజ్, నరేష్, జీఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం విక్రయించాలి

- రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- గింజ కటింగ్ లేకుండా కొనుగోళ్లు చేస్తున్నాం
- మార్కెట్ చైర్మన్ ప్రకాశరావు

**సుల్తానాబాద్,నవంబర్ 06(జనంసాక్షి) :**
గింజ కటింగ్ లేకుండా కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి మద్దతు ధరను పొందాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశరావు సూచించారు. గురువారం మండలంలోని రేగడి మద్దికుంట గ్రామంలో, సుద్దాల ప్రాథమిక పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాశరావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మినుపాల ప్రకాష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ప్రభుత్వమని, సీఎం రేవంత్ రెడ్డి రైతు సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రైతుల సన్న వడ్లకు బోనస్ ఇస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి దక్కిందన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలలో ఇప్పటివరకు గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తూ రైతులకు న్యాయం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం వివిధ రకాల కటింగ్లు చేస్తూ రైతులను మోసం చేశాయని, కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు ప్రకాశరావు తెలిపారు. రైతులు కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధరను పొందాలని, దళారులను నమ్మి ఎట్టి పరిస్థితులలో మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు పడాల అజయ్ గౌడ్, కల్లేపల్లి జానీ, నా మనీ రాజి రెడ్డి,



కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తూ డి సతీష్, యూత్ కాంగ్రెస్ నేత కనుకుంట్ల రాకేష్, కాంగ్రెస్ మల్లయ్య, మాజీ సర్పంచ్ సత్యనారాయణ రావు, కొమురవెల్లి చక్రధర్, మీస సత్యనారాయణ, మినుపాల దిల్లేశ్వరరావు, అల్లాడి వెంగల్ రావు, ఓజ్జ సమత, పుట్ట సదయ్య, మొండయ్య, నాగయ్య, గట్టు శ్రీనివాస్ గౌడ్, తో పాటు సంఘ సీఈవో సతీష్, అరుణ, తో పాటు రైతులు పాల్గొన్నారు.

## నాలుగు గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు



**సుల్తానాబాద్,నవంబర్ 06(జనంసాక్షి) :**
మండలంలోని కనుకుల ప్రాథమిక పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో రాముని పల్లి, కనుకుల, తోగరాయి, మంచరామీ గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశరావు ముఖ్య అతిథిగా హాజరై సింగిల్విండో చైర్మన్ కోట వీణ రాజమల్లారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ ప్రకాశరావు మాట్లాడుతూ రైతు సంక్షేమ ధ్యేయంగా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులు వరి ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని ప్రకాశరావు సంబంధిత అధికారులకు సూచించారు. రైతులను ఎట్టి పరిస్థితుల్లో మోసం చేయకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కోట వీణ రాజ మల్లారెడ్డి, పడాల అజయ్ గౌడ్, కల్లేపల్లి జానీ, మీస సత్యనారాయణ, సత్యనారాయణ రావు, కొమురవెల్లి చక్రధర్,ఉపాధ్యక్షులు కొమ్మిడి వెంకట్రాంరెడ్డి, డైరెక్టర్లు గాండ్ల శంకరయ్య, మాచర్ల అశోక్, తిప్పిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కోల జగన్, మైలారం నారాయణ, పో లం శ్రీనివాస్, గూడ రమేష్, కర్రె రమేష్, అంగడి శ్రీనివాస్,, పూ రెళ్ళ లలిత, ఎదుల్లకనకమ్మ, ఉప్పు సంపత్, పల్లెర్ల లింగయ్య, గడ్డం అనిల్, డైరెక్టర్ ఇల్లందుల శ్రీనివాస్ గౌడ్, తూడి సతీష్, కనుకుంట్ల రాకేష్,తో పాటు సంఘ సీఈవో బొంగోని దేవేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# 15 రోజులలో మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రారంభించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- సుల్తానాబాద్ లో పర్యటించిన జిల్లా కలెక్టర్



పూర్తి చేసి 15 రోజులలో ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. వృద్ధాశ్రమ నిర్మాణ పనులు కూడా వేగవంతంగా పూర్తి చేసి ప్రారంభించేందుకు సన్నద్ధం చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. దివ్యాంగుల పాఠశాలలో అడ్మిషన్ కోసం 40 మంది పిల్లలు వచ్చిన నేపథ్యంలో తల్లితండ్రులతో సంప్రదిస్తూ రెగ్యులర్గా పిల్లలు పాఠశాలలకు వచ్చేలా చూడాలని, పిల్లలకు అవసరమైన బోధన సామాగ్రి, ఆట వస్తువులు సిద్ధం చేయాలని అన్నారు. అనంతరం కేంద్రీయ డ్రగ్ స్టోర్ (కేంద్రీయ మందుల గిడ్డంగి) లను ఆకస్మికంగా పరిశీలించి వైద్య కళాశాల రామగుండం కు మందుల సరఫరా రెగ్యులర్ గా ఉండాలని తెలిపారు. డ్రగ్ స్టోర్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఉన్న జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, స్టోర్ ఫార్మసి సిబ్బంది శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా సహకార అధికారిణి శ్రీ మాల

**సుల్తానాబాద్,నవంబర్ 06(జనంసాక్షి) :**
సుల్తానాబాద్ ప్రాథమిక పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం సుగ్లాం పల్లిలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారిని శ్రీ మాల ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ మాల మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు గాజుల రాజమల్లు, పన్నాల రాములు, కాంగ్రెస్ నేత దుగ్యాల సంతోష్ రావు, సంఘ సీఈవో బూర్గు సంతోష్, సిబ్బంది శ్యామ్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

